


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



శనివారం, 24 జూలై 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 75 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## టాప్ 5 ముఖ్యమంత్రులలో జాబితాలో

# చంద్రబాబు



**అమరావతి-సూర్యవాస్తవం**

మన దేశంలో అత్యంత జనాదరణ కలిగిన టాప్-5 ముఖ్యమంత్రుల జాబితాలో చంద్రబాబు నిలిచారు. 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరుతో 'ఇండియా టుడే-సీ ఓటర్' దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ జాబితాలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నాలుగో స్థానంలో నిలిచారు. ఏపీ సీఎం చంద్రబాబు ఐదో స్థానంలో ఉన్నారు.

# పల్లెల్లో అభివృద్ధి పరుగులు



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**కోనసీమ-సూర్య వాస్తవం:**

కొత్తపేట, అమలాపురం గ్రామాలను తిరిగి అభివృద్ధి బాట పట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో శుక్రవారం జరిగిన స్వర్ణగ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే రోజున 13,226 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. గత ఐదేళ్లలో ఒక్కసారైనా గ్రామ సభ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. నాడు సిఎం వస్తున్నాడంటే ప్రజలపైనా ఆంక్షలు ఉండేవన్నారు. కాని ఇప్పుడు మహిళలు స్వేచ్ఛగా వచ్చి సభలో కూర్చున్నారని తెలిపారు. తమది సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్' అని అన్నారు. గత ప్రభుత్వంలో నరేగా బిల్లులు నేతల జేబుల్లోకి వెళ్లాయన్నారు. ఉపాధికి ఈ సభ ద్వారా రూ.4,500 కోట్లు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రం మొత్తంగా 87 రకాల పనులను గ్రామాల్లో చేయడానికి గ్రామసభల ద్వారా ఆమోదించామన్నారు. 54 లక్షల కుటుంబాలకు నరేగా ద్వారా పని దొరకుతుందన్నారు. 2014 నుండి 2019 మధ్య గ్రామాల్లో అన్ని పనులు చేసి స్వర్ణయుగంగా మార్చామన్నారు. 2019 తర్వాత ఒక్క పని కూడా గ్రామాల్లో చేయలేదు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎంఎల్ఏ ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచి కూడా అంతే ముఖ్యమన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు కూడా అపహాస్యం చేసిందన్నారు. జగన్ లాంటి వ్యక్తులు సమాజానికి చేటు అన్నారు. రాష్ట్రానికి మంచి భవిష్యత్తు కావాలంటే వైసిపిని భూస్థాపితం చేయాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి రూ.2,100 కోట్లు రాబోతున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు తవ్వి పంపుసెట్లు పెడితే, గత ప్రభుత్వం 2,550 బోర్లు మాత్రమే వేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం స్వచ్ఛభారత్ డబ్బులు కూడా ఖర్చు చేయలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. 4.5 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్, 5 లక్షల పంటకుంటలు, 1.5 లక్షల పశువుల షెడ్లు నిర్మిస్తామన్నారు. 15 కోట్ల నుంచి 21.50 కోట్లకు ఉపాధి హామీ పని దినాలు పెంచామని, కూలి రేట్లు కూడా పెంచుతామని తెలిపారు. పేదలందరికీ ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. త్వరలోనే 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో పాలన ప్రారంభించామన్నారు. అయినప్పటికీ 1వతేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు ఇస్తున్నామన్నారు. వాలంటీర్లు లేకుండా ఒకే రోజున 98 శాతం పింఛన్లను ప్రభుత్వ యంత్రాంగంతో అందించామని తెలిపారు. వికలాంగులకు పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచామన్నారు. లేచి తిరగలేని వారికి రూ.15 వేలు పింఛను ఇస్తున్నామన్నారు. నైపుణ్య గణన చేపట్టి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 11 నుంచి నూతన ఇసుక పాలసీ అమల్లోకి

## మోడీ చేసిన ద్రోహం..

## ఉపాధి హామీకి

# సజీవ స్మారక చిహ్నం



**న్యూఢిల్లీ-సూర్యవాస్తవం**

దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం గ్రామీణ జనాభాకి ఉపాధినిస్తుంది. అయితే కొన్నిరోజులపాటైనా ఉపాధినిచ్చే ఈ పథకానికి మోడీ ప్రభుత్వం గ్రామీణ జనాభాను దూరం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. టెక్నాలజీ ముసుగులో, ఆధార్ వంకతో ఏడు కోట్లమంది జాబ్ కార్డులను మోడీ ప్రభుత్వం తొలగించిందని, దీంతో వారంతా ఉపాధికి దూరమయ్యారని ఖర్గే శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆరోపించారు. '2005లో యుపిఎ ప్రభుత్వం గ్రామీణ భారతదేశంలోని కోట్లాది మందికి పని కల్పించడానికి ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రస్తుతం 13.3 కోట్ల మంది ఈ పథకంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం తక్కువ వేతనాలు ఇవ్వడంతోపాటు, పనిదినాలను తగ్గిస్తోంది. జాబ్ కార్డులను

- మిగతా 2లో..

# పంచాయతీ వ్యవస్థ దేశానికే కీలకం

**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం**

పంచాయతీ వ్యవస్థ దేశానికే కీలకం అని, ప్రతి ఒక సర్పంచ్ తన గ్రామానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.నాకు సినిమాల కన్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు స్ఫూర్తి దాత అని అన్నారు. శుక్రవారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు మండలంలోని మైసూరా వారి పల్లెకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన గ్రామ సభలను



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నా, పట్టుదలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి, ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి ప్రథంలో నడిపించేందుకు శ్రీకారం చుట్టారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.అదే విధంగా గత ప్రభుత్వంలో 11వేల కోట్ల రూపాయలను పంచాయతీ నిధులను పూర్తిస్థాయిలో ధ్వంసం చేశారని అన్నారు.వాటిని అడిగే నాథుడే లేడని , పూర్తి స్థాయిలో నాసిరకమైన ప్రభుత్వాన్ని నడిపిన ఘనత వైసీపీ కే దక్కింది అని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో గ్రామ సభల

- మిగతా 2లో..

## అత్యుత్తమ ఆటగాళ్లుగా

# రోహిత్, కోహ్లి

❖ ద్రావిడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

❖ సియేట్ క్రికెట్ అవార్డుల ప్రదానోత్సవం

**ముంబయి -సూర్యవాస్తవం:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, మహ్మద్ షమీలకు అవార్డులు వరించాయి. 26వ సియేట్ క్రికెట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ముంబయిలో బుధవారం అట్టహాసంగా జరిగింది. 2023 ఏడాదికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్

- మిగతా 2లో..



# ప్రజలకు మేలుచేసే ప్రభుత్వం కాదిది

**- వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

**అనకాపల్లి-సూర్య వాస్తవం:** 'ప్రజలకు మంచి చేయాలని ఈ ప్రభుత్వంలో లేదు. బాధిత కుటుంబాలకు పరిహారం సకాలంలో ఇవ్వాలి. ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలి. పరిశ్రమల భద్రతపై ప్రొటోకాల్ అమలు జరిగేలా

- మిగతా 2లో..



### మోడీ చేసిన ద్రోహం..
### ఉపాధి హామీకి
## సజీవ స్మారక చిహ్నం

(మొదటిపేజీ తరువాయి)
తొలగిస్తోంది. టెక్నాలజీ ముసుగులో ఆధార్ వంకతో కేంద్ర ప్రభుత్వం ఏడు కోట్ల కార్మికుల జాబ్ కార్డులను తొలగించింది. దీంతో వీరంతా ఈ పథకానికి దూరమయ్యారు' అని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం 1.78 శాతం మాత్రమే నిధుల్ని కేటాయించింది. గత పదేళ్లలో ఈ పథకానికి కనిష్టంగా నిధుల్ని కేటాయించినట్లు తెలుస్తోంది. ఇంత తక్కువ నిధుల కేటాయింపు వల్ల పని కోసం డిమాండ్‌ను కృత్రిమంగా అణిచివేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ డిమాండ్‌కు గ్రామీణ దుస్థితితో సంబంధం లేదని పేర్కొంటూ తక్కువ కేటాయింపులను సమర్థించేందుకు ఆర్థిక సర్వే ఇప్పటికే పునాది వేసింది. ఈ పథకం కింద చెల్లించే రోజువారీ వేతనాలు సరిపోవని ఇటీవలి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక పేర్కొంది. 2014 నుండి ఉత్తరప్రదేశ్‌లో రోజువారీ వేతన రేటు సంవత్సరానికి కేవలం 4 శాతం పెరిగింది. కానీ ద్రవ్యోల్బణం దాని కంటే ఎక్కువగా ఉంది. నేడు కార్మికుడు రోజుకు సగటున రూ.213లు సంపాదిస్తున్నాడు. జాతీయ కనీస వేతనంగా రోజుకు రూ.400 అందించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. 13 నెలలుగా గ్రామీణ ద్రవ్యోల్బణం పట్టణ ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, గ్రామీణ పేదల పట్ల మోడీ ప్రభుత్వం ఉదాసీనత కొనసాగుతోంది. ఎంజిఎన్ఆర్ఇజిఎ ప్రస్తుత స్థితి గ్రామీణ భారతదేశానికి ప్రధాని మోడీ చేసిన ద్రోహానికి సజీవ స్మారక చిహ్నం' అని ఖర్గే పోస్టులో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## పంచాయతీ వ్యవస్థ దేశానికే కీలకం

(మొదటిపేజీ తరువాయి)
ద్వారా ప్రజల సమస్యల్ని తెలుసుకునేందుకు ఒక చక్కని అవకాశం అని , అందులో ప్రతి చిన్న విషయాన్ని తెలుసుకోవచ్చునని ,అటు పిమ్మట రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఇది ఒక బాటగా ఉపయోగపడుతుందని చెప్పారు.రాష్ట్రంలో మొదటిగా గ్రామ సభలను నిర్వహించి ప్రజా సమస్యలును నిర్వహించడంతో ఉమ్మడి ప్రభుత్వం కృషి చేస్తుందని , నాకు సినిమాల కన్నా రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని ఆయన అన్నారు.ముఖ్యంగా ప్రతి గ్రామ పంచాయతీనీ అభివృద్ధి ప్రథంలో ముందుంచేందుకు పక్కా ప్రణాళికను తయారు చేసేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన దక్షుడని, పూర్తి స్థాయిలో ఆర్థిక మేధస్సు కలిగిన నాయకుడని ఆయన అన్నారు.రైల్వే కోడూరు నియోజకవర్గం పండ్ల రాజధాని అని రైతుల కొరకు ఎంత ఖర్చు అయినా పెట్టి వారి అభివృద్ధికి తోడ్పడి అండగా ఉంటామని వారు అభయమిచ్చారు.అదే విధంగా టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ప్రజా వేదికను జనసమీకరణ చేయడంలో నిత్య కృషి వలుడని పార్టీ పెట్టినప్పుడు అభ్యర్థి గెలుపు కోసం నేను ఉంటానని ముందుకు వచ్చిన నాయకుడు ముక్కా రూపానందరెడ్డి అని , ఆయన మంచితనమే ఇక్కడ జరిగిన సభ విజయవంతం అవడంతో , ఆయన కోరిన ప్రతి పనిని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు ఎంపీ గా మూడు దఫాలుగా గెలిచిన మిథున్ రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వస్తున్నాడని తెలిసిన గ్రామ సభలకు రాకపోవడం అవినీతికి నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కమిషనర్ కృష్ణదేవ్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కాసాయి వికాస్ రెడ్డి, ముక్కా విశాల్ రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు బత్యాల చంగల్ రాయలు,పందేటి వెంకట్రామరాజు, తిరుపాలు,గుండయ్య నాయుడు,గడికోట సుబ్బరాయుడు,జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, మణి, పి సి ఎన్ బ్రదర్స్, చంద్రశేఖర్, వెంకటేశ్, వారి కూటి నాగరాజు, కొండేటి వెంకట రమణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుపై ప్రత్యర్థి కొడవలితో దాడి



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** రైతుపై ప్రత్యర్థి కొడవలితో దాడిచేసి తీవ్రంగా గాయ పరిచాడు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం మదనపల్లె మండలం, పొన్నెటి పాలెం గ్రామంలో జరిగింది.. ఘటనపై బాధితులు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మనసు మకులపల్లి కు చెందిన రైతు శంకర(48) తన వ్యవసాయ బోరు వద్ద పొలములో దుఃఖితుండగా.. పక్కనే ఉన్న వ్యవసాయ భూమికి చెందిన ప్రత్యర్థి మల్లికార్జున నాయుడు భూమిలో తనకు వాటా పంచి దుక్కి దున్నుకోవాలని అడ్డుకొన్నాడు. శంకర స్పందించి తన భూమికి నీకు ఏమి సంబంధం లేదని ఎదురు సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన మల్లికార్జున నాయుడు తన వద్ద ఉన్న కొడవలితో నరికి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గాయపడ్డ బాదితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# అత్యుత్తమ ఆటగాళ్లుగా రోహిత్, కోహ్లి

(మొదటిపేజీ తరువాయి)
అవార్డు వరించగా.. కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు, విరాట్ కోహ్లికి ఉత్తమ వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్, పేసర్ మహ్మద్ షమీకి 2023 ఏడాదికి ఉత్తమ వన్డే బౌలర్‌గా అవార్డులు దక్కాయి. 2023లో రోహిత్ శర్మ 1,800 అంతర్జాతీయ పరుగులు కొట్టాడు. అందులో వన్డేల్లో 52.59 సగటుతో 1,255పరుగులు చేయగా.. ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో 597 పరుగులు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోహిత్ శర్మ మాట్లాడుతూ.. భారతజట్టు టి20 ప్రపంచకప్ గెలుచుకోవడంలో ఆ ముగ్గురి పాత్ర కీలకమని పేర్కొన్నాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్‌తోపాటు బోర్డు కార్యదర్శి జై షా ముగ్గురు మూడు పిల్లర్ల వల్లే సాధ్యమైందని పేర్కొన్నాడు. ఈ ముగ్గురి వల్లనే ఐసిసి ట్రోఫీ కల సాకారమైందన్నాడు. టోర్నమెంట్ మొత్తం ఫలితాల గురించి పెద్దగా ఆలోచించలేదని, ఎవరి పాత్ర వారు సమర్ధవంతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించు కున్నామన్నారు. ఇందుకు జై షా, ద్రవిడ్, అగార్కర్ నుంచి తనకు పూర్తి సహకారం లభించిందన్నాడు. దీనికి తోడు ప్లేయర్లందరూ సమిష్టిగా రాణించడం కలిసివచ్చింది. దీంతో దశాబ్ద కాలంగా అందని ద్రాక్షలా ఉన్న ఐసిసి ట్రోఫీని చేజిక్కించుకోవడం జరిగిందని గుర్తుచేసుకున్నాడు. అలాగే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రతీ సందర్భాన్ని ఆస్వాదించాలనుకున్నాం. అందుకు తగ్గట్లు దేశం మొత్తం సంబరాల్లో భాగం కావడం జీవితంలో మరిచిపోలేనిది. అది మాటల్లో వర్ణించలేమన్నాడు. రానున్న రోజుల్లో కీలకమైన సిరీస్‌ల్లో ఆడాల్సి ఉంది' అని అన్నాడు.

**వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్‌గా విరాట్..**
'వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్' టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లికి లభించింది. 2023లో విరాట్ కోహ్లి అద్భుత ఫామ్‌తో బ్యాట్‌నుంచి పరుగుల వరద పారింది. ఈ క్రమంలో ఆ ఏడాది ఆరు సెంచరీలతో సహా 1,377పరుగులు చేసాడు. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో కోహ్లి ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా 11 మ్యాచుల్లో 95.62సగటుతో 765పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన సచిన్ టెండూల్కర్(6సెంచరీ) రికార్డును సమం చేశాడు.

**ద్రావిడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు..**
టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు ప్రతిష్టాత్మక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. అమెరికా–వెస్టిండీస్ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారతజట్టు ట్రోఫీని కైవసం చేసుకోవడంలో ద్రావిడ్ కీలకపాత్ర పోషించాడు. కోచ్‌గా భారత క్రికెట్‌జట్టుకు గణనీయమైన సేవలు చేసినందుకు ద్రావిడ్‌కు ప్రశంసలు దక్కాయి.

**ఉత్తమ బౌలర్‌గా షమీ**
టీమిండియా పేసర్ మహ్మద్ షమీకి 2023 ఏడాదికి అత్యుత్తమ వన్డే బౌలర్‌గా అవార్డు అందుకున్నాడు. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టాడు. ఆ టోర్నమెంట్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరడంలో షమీ కీలకపాత్ర పోషించాడు. కేవలం 7మ్యాచుల్లో 24వికెట్లు పడగొట్టాడు. దీంతో ఆ టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షమీ నిలిచాడు.

**అవార్డులు దక్కించుకున్న ఇతర క్రికెటర్లు..**
**టెస్ట్ బ్యాటర్ ఆఫ్ ది ఇయర్ : యశస్వి జైస్వాల్**
**టెస్ట్ బౌలర్ ఆఫ్ ది ఇయర్ : రవిచంద్రన్ అశ్విన్**
**టి20 బ్యాటర్ ఆఫ్ ది ఇయర్ : ఫిల్ సాల్ట్**
**స్టార్ స్పోర్ట్స్ టి20 లీడర్ షిప్ : శ్రేయస్ అయ్యర్(కోల్‌కతా నైట్‌రైడర్స్)**
**స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ ఎక్సలెన్స్ : జై షా**
**అత్యధిక టి20లకు మహిళా కెప్టెన్ : హర్మన్ ప్రీత్ కౌర్**
**భారత ఉత్తమ మహిళా బౌలర్ ఆఫ్ ది ఇయర్ : దీప్తి శర్మ**

# ప్రజలకు మేలుచేసే ప్రభుత్వం కాదిది

(మొదటిపేజీ తరువాయి)
చూడండి. లోతైన విచారణ చేసి తప్పు ఎందుకు జరిగిందో తెలుసుకోవాలి' అని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అచ్యుతాపురంలోని ఎసెన్షియా ఫార్మా ఘటనపై ప్రభుత్వం వ్యవహరించిన, స్పందించిన తీరు సరిగాలేదన్నారు. అనకాపల్లి పట్టణంలోని ఉషా ప్రైమ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎసెన్షియా కంపెనీ క్షతగాత్రులను మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ప్రమాద కారణాలు, ఆరోగ్య పరిస్థితిపై రోగులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాదంలోని మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు న్యాయం జరగకపోతే అనకాపల్లిలో ధర్నా చేస్తామని, అవసరమైతే ఆ ధర్నాలో తాను పాల్గొంటానని జగన్మోహన్ రెడ్డి అన్నారు.

ఎల్‌జి పాలిమర్స్ ఘటనపై వైసిపి ప్రభుత్వం స్పందించినట్టు ఎసెన్సియా ఫార్మా కంపెనీ ప్రమాదంపై ఈ ప్రభుత్వం సరిగా స్పందించలేదన్నారు. 24 గంటల్లోనే మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం సానుభూతితో అందించామన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రమాదాలు పెరిగాయని చెబుతున్న చంద్రబాబు, తన ప్రభుత్వ కాలంలో పరిశ్రమల్లో ప్రమాదాలు జరగలేదా? అని ప్రశ్నించారు. ప్రమాద సమయాల్లో ప్రజలు, బాధితుల పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలన్నారు. ఎల్ జి పాలిమర్స్ ప్రమాద ఘటనపై పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఛైర్మన్ గా ఆనాడు కమిటీ వేసినట్లు గుర్తు చేశారు. పరిశ్రమల భద్రత కోసం తీసుకొచ్చిన ప్రొటోకాల్ అమలుచేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నీరజ్ ప్రసాద్ సిఫార్సుల ప్రకారమే పరిశ్రమల భద్రత అమలుపై ప్రత్యేక జిఓ తీసుకొచ్చామన్నారు. ఈ జిఓ అమలును పర్యవేక్షిస్తే ఈ ప్రమాదాలు జరిగేవికావన్నారు. సూపర్ –6 హామీల అమలుపై ప్రభుత్వం ధ్యాస చూపకుండా కక్షసాధింపుచర్యలకు దిగుతోందని విమర్శించారు. రెండు త్రైమాసికాలవుతున్నా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ యాజమాన్యం ఇవ్వడంలేదన్నారు. పెట్టుబడిసాయం, పంటల బీమా చెల్లించలేదన్నారు. ప్రభుత్వంలో అవినీతి పెరుగుతుందన్నారు. జగన్ వెంట మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, అమర్నాథ్, బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, జివిఎంసి మేయర్ హరి వెంకటకుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అరకు ఎంపీ డాక్టర్ తనూజారాణి, అనకాపల్లి మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు ఉమాశంకర్ గణేష్, కరణం ధర్మశ్రీ, కంబాల జోగులు, జెడ్పిటిసి, ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో అభివృద్ధి పరుగులు

(మొదటిపేజీ తరువాయి)
తెస్తామన్నారు. పోలవరం డయాఫ్రంవాల్, గైడ్ బండ్, కాఫర్ డ్యాం దెబ్బతిన్నాయి. 2021 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు మొత్తం పడకేసింది. డయాఫ్రం వాల్ కొత్తది కట్టాల్సి వస్తోంది. లేదంటే ఉభయ గోదావరి జిల్లాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు అదనంగా భారం పడుతోందని తెలిపారు. రైతులకు గత ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించామన్నారు. ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. వానపల్లి గ్రామంలోనూ కొన్ని సమస్యలు ఉన్నాయి. రూ.10.20 కోట్లతో 16 పనులకు నేడు ఆమోదం తెలుపామన్నారు. సంపద ఉన్నవారిలో 20 శాతం మంది పేదరికంలో ఉన్న 20 శాతం మందిని ఆదుకుంటే ఆర్థికంగా పైకి వస్తారు. జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం తీసుకొస్తామన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అన్న నిబంధన రద్దు చేశామన్నారు. ప్రపంచంలో తెలుగువాడు అగ్రస్థానంలో ఉండాలి, తలసరి ఆదాయంలో తెలుగువారు చిరునామాగా ఉండాలి అన్నదే తమ ఆశయమన్నారు. ఈ సభ సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ హరీష్‌మాథూర్, మంత్రి సుభాష్, ఎంఎల్ఎలు బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, గిడ్డి సత్యనారాయణ, ఆదిరెడ్డి వాసు, మాజీ ఎంఎల్ఎ వర్మ, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా గ్రామసభల నిర్వహణ

**కుప్పం-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కుప్పం మండలం మల్లనూరు, టి సదమూరు, మోట్లచేను గ్రామపంచాయతీల లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం ప్రసంగిస్తూ స్వర్ణ గ్రామ పంచాయతీ అమలులో భాగంగా గ్రామ సభలను నిర్వహించుకుంటు న్నామన్నారు. గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్ పి జి గ్యాస్ సదుపాయాలను గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించాలి. సాధారణ సదుపాయాల



మెరుగుదలలో భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజ్ సదుపాయం, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించాలి. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్ లింక్ రోడ్లు నిర్మించాలి. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నేతలు అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత సైబర్ సెక్యురిటి

## శిక్షణా తరగతులు ప్రారంభం




**ప్రొద్దుటూరు (సూర్యవాస్తవం):** స్థానిక లింగాపురం లోని సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సిఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ ఫైనలియర్ బిటెక్ విద్యార్థులకు ఐసిటీ అకాడమీ అధ్వర్యంలో విద్యార్థి సాధికారతలో భాగంతో హనీవెల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ వారు 100 గంటల ఉచిత సైబర్ సెక్యురిటి శిక్షణా తరగతులను ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలి పారు. కార్యక్రమాన్ని ఐసిటి అకాడమీ రాష్ట్ర హెడ్ దినకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ ప్రపంచంలో సుస్థిరత, భద్రత, డెవలప్ మెంట్ కోసం ప్రతి కంపెనీ వ్యూహంలో సైబర్ సెక్యూరిటి ఒక ముఖ్యమైన భాగంగా మారిందని ఈ శిక్షణ పొందడం వలన స్కిల్స్ డెవల ప్మెంట్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వివరించారు. అనంతరం సిఎస్ఈ హెచ్ఓడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలను కలిగి వుండటం వలన ప్రపంచస్థాయి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఐసిటి అకాడమీ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ ప్రశాంత్, సైబర్ ఇన్స్ట్రక్చర్ ఉమర్ అబ్దుల్ ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



**సిద్దవటం, సూర్యవాస్తవం:** మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకా శం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నట్లు కమాండెంట్ పి.రవిశంకర్ తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 11వ బెటాలియన్ కమాండెంట్ రవి శంకర్ ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ టంగు టూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి ముఖ్య మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. అలాగే ఆయన దేశానికి చేసినటువంటి సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యాక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వ రప్ప, అసిస్టెంట్ కమాండెంట్లు ఏం.థియో ఫిలాస, ఆర్.విల్సన్ కేర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగేటు తాళాలు అప్పగించిన జిల్లా పురావస్తు శాఖ అధికారి



**సిద్దవటం, సూర్యవాస్తవం :** హై కోర్టు ఆదేశాలతో ఒక సెట్టు కోట గేటు తాళాలను శుక్రవారం జిల్లా పురావస్తు శాఖ అధికారి బాలక్రిష్ణా రెడ్డి సయ్యద్ -షా బిస్మిల్లా- షా ఖాద్రి దర్గా ముత్తవల్లి సయ్యద్ మగ్దూం పీర్ షా ఖాద్రికి అప్పగించారు. మం డల కేంద్రమైన సిద్ధవటం కోట నుంచి పర కోటలోకి వెళ్లేందుకు అక్కడి ప్రాచీన సయ్యద్ -షా బిస్మిల్లా -షా ఖాద్రి దర్గా, మసీదులకు రాకపోకలకు సంబంధించి పురావస్తు శాఖ అధికారులు తనకు కోట ప్రధాన గేటుకు సంబందించిన ఒక సెట్టు తాళాలు ఇవ్వాలని ముత్తవల్లి సయ్యద్ మగ్దూం పీర్ షా ఖాద్రి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హై కోర్టు ఉత్తర్వుల మేరకు పురావస్తు శాఖ అధికారి, జిల్లా వఖ్ బోర్డు ఇన్స్పెక్టర్ గౌస్ బాషా సమక్షంలో ముత్తవల్లి కి అప్పగించారు. అలాగే దర్గాకు వచ్చే భక్తులకు సంబందించిన అన్న పానీయా లను కోట సిబ్బంది అడ్డుకుంటున్నారని భక్తులు ఫాతేహా కోసం కోసం ఎక్కడి నుంచో వస్తారని అన్న పానీయా లను అనుమతించాలని ముత్తవలి జిల్లా పురావస్తు శాఖ అధికారిని కోరడంతో అన్న పానీయాలను అడ్డుకోవద్దని పురావస్తు శాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి వెన్నుముక లాంటిది పంచాయతీ వ్యవస్థ

### - సర్పంచులు జాగ్రత్తలు పాటించాలి





**రైల్వే కోడూరు, సూర్యవాస్తవం:** పంచాయతీ వ్యవస్థ దేశానికే కీలకం అని, ప్రతి ఒక సర్పంచ్ తన గ్రామానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.నాకు సినిమాల కన్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు స్పూర్తి దాత అని అన్నారు.శుక్రవారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు మండలంలోని మైసూరా వారి పల్లెకు ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఆయన గ్రామ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నా, పట్టుదలతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి ప్రథంలో నడిపించేందుకు శ్రీకారం చుట్టారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.అదే విధంగా గత ప్రభుత్వంలో 11వేల కోట్ల రూపాయలను పంచాయతీ నిధులను పూర్తిస్థాయిలో ధ్వంసం చేశారని అన్నారు.వాటిని అడిగే నాథుడే లేదని, పూర్తి స్థాయిలో నాసిరకమైన ప్రభుత్వాన్ని నడిపిన ఘనత వైసీపీ కే దక్కింది అని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యల్ని తెలుసుకు నేందుకు ఒక చక్కని అవకాశం అని, అందులో ప్రతి చిన్న విషయాన్ని తెలుసుకోవచ్చునని, అటు పిమ్మట రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఇది ఒక బాటగా ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రంలో మొదటిగా గ్రామ సభలను నిర్వహించి ప్రజా సమస్యలును నిర్వహించడంతో ఉమ్మడి ప్రభుత్వం కృషి చేస్తుందని, నాకు సినిమాల కన్నా రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని ఆయన అన్నారు.ముఖ్యంగా ప్రతి గ్రామ పంచాయతీనీ అభివృద్ధి ప్రథంలో ముందుంచేందుకు పక్కా ప్రణాళికను తయారు చేసేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంచి పరిపాలన దక్షుడని, పూర్తి స్థాయిలో ఆర్థిక మేధస్సు కలిగిన నాయకుడని ఆయన అన్నారు.రైల్వే కోడూరు నియోజకవర్గం పండ్ల రాజధాని అని రైతుల కొరకు ఎంత ఖర్చు అయినా పెట్టి వారి అభివృద్ధికి తోడ్పడి అండగా ఉంటామని వారు అభయమిచ్చారు. అదే విధంగా టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ప్రజా వేదికను జనసమీకరణ చేయడంలో నిత్య కృషి వలుడని పార్టీ పెట్టినప్పుడు అభ్యర్థి గెలుపు కోసం నేను ఉంటానని ముందుకు వచ్చిన నాయకుడు ముక్కా రూపానందరెడ్డి అని, ఆయన మంచితనమే ఇక్కడ జరిగిన సభ విజయవంతం అవడంతో, ఆయన కోరిన ప్రతి పనిని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు ఎంపీగా మూడు దఫాలుగా గెలిచిన మిథున్ రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వస్తున్నాడని తెలిసిన గ్రామ సభలకు రాకపోవడం అవినీతికి నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కమిషనర్ కృష్ణదేవ్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కాసాయి వికాస్ రెడ్డి, ముక్కా విశాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బత్యాల చంగల్ రాయలు, పందేటి వెంకట్రామ రాజు, తిరుపాలు, గుండయ్య నాయుడు, గడికోట సుబ్బరాయుడు, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, మణి, పిసిఎన్ బ్రదర్స్, చంద్రశేఖర్, వెంకటేశ్, వారి కూటి నాగ రాజు, కొండేటి వెంకటరమణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల సమస్యలు అధికారులు వేగవంతంగా పరిష్కరించాలి

### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు (సూర్యవాస్తవం):** గ్రామీణ ప్రజల సమ స్యలు అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సోములవారిపల్లె పంచా యతీలోని రామునిగుడి వద్ద నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లా డుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పంచాయతీల నిధులను వాడుకొని పంచాయతీలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. కానీ ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో దుర్మార్గమైన జగన్ పరిపాలన పోయి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే పంచాయతీలకు నిధులను కేటాయించి రాష్ట్రమంతా గ్రామసభలను పెట్టి పంచాయతీలలోని సమస్యలను గ్రామసభల ద్వారా తెలుసు కోవాలని అధికారులను ఆదేశించారని, పంచాయతీ అధికా రులు ప్రజలకు అందుబాటులో ఉండి పంచాయతీ లోని సమస్యలకు ఎప్పటికీ అప్పుడు త్వరితగతిన పరి ష్కారం చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మైదుకూరు ఏపిడి జుబేదా, సోములవారిపల్లె పంచాయతీ కార్యదర్శి హరినాథ్, సర్పంచ్ సానబోయిన ప్రశాంతి, పశు వైద్యురాలు సరస్వతి, ఏహెచ్ఏ తేజశ్విని, మాజీ సర్పంచ్ సాంబశివుడు, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలతో చర్చించి ఉపాధి హామీ పనులు నిర్ణయించండి

### - జనసేన నాయకులు



**నార్పల, సూర్యవాస్తవం:** మహాత్మా గాంధీ గ్రామీణ అభివృద్ధి పథకం వల్ల ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కరించ డానికి అధికారులు నిర్ణయం తీసుకోవాలని జనసేన నాయ కులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మండల కేంద్రమైన నార్పలలో స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుప్రియ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న జనసేన నాయకులు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల చేపట్టవలసిన అభివృద్ధి పనులు ఆయా గ్రామ ప్రజలు మౌలిక అవసరాలను తెలుసుకొని నిర్ణయించాలని కోరుతూ నార్పల లోని పలు ప్రధాన అంశాలపై తీర్మానం చేయాలని అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంజిగుంట రామకృష్ణ మాట్లాడుతూ మండల కేంద్రమైన నార్పల గ్రామ నడిబొడ్డున ఉన్న కూతలేరువంకలోని వ్యర్థాలనుతొలగించడంతో పాటు భవిష్యత్తులో వ్యర్థాలు వంకలో వేయకుండా నివారణ చర్యలు చేపట్టడం.ప్రహరీ గోడ నిర్మాణం చేయడం. మురుగు నీటిని కూతలేరు వంకలో కలవ కుండా ప్రత్యేక కాలువను ఇరువైపులా నిర్మాణం చేపట్టల న్నారు. వంక గట్ల పై మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. పంటకాలువల నిర్వహణలో భాగంగా కాలువల్లో పూడిక తీయుట ధ్వంసమైన కాలువలను పునరుద్ధరించాలన్నారు. పొలాలకు వెళ్లే దారులలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని పంచాయితీ పరిధిలోని కొత్తగా నిర్మాణం చేపట్టిన కాలనీల్లో మౌలిక వసతులైన తాగునీరు, మురుగు నీటి కాల్వ లు, రోడ్ల నిర్మాణం చేపట్టలన్నారు. కాలనీల వారిగా సామూ హిక ఇంకుడుగుంతలను ఏర్పాటు చేయడం వల్ల భవిషత్తులో నీటి సమస్యను తగ్గించ వచ్చ నన్నారు.

పంచాయితీ పరిధిలోని కొత్తగా మురు గుకాల్వల, రోడ్ల నిర్మాణం చేపట్టడం, దెబ్బతిన్న మురుగు కాల్వ లను, రోడ్ల ను మరమ్మత్తులు చేపట్టలన్నారు. మురుగు నీటిని శుద్ధి చేసే విధానాన్ని, చెత్త నుండి సంపదను సృష్టించడం ఏర్పాటు చేయాలన్నారు.

జలజీవన్ మిషన్ వల్ల ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమాలు చేపట్టలన్నారు. రెవెన్యు భూములు, ప్రభుత్వ సముదా యాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంచడం వంటి కార్యక్రమా లపై తీర్మానాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, పొన్నతోట రామ య్య, లోకేష్ గ్రామప్రజలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు..

## ఉర్దూ జూనియర్ కళాశాల అభివృద్ధి విషయంపై కలెక్టర్‌కు వినతి




**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** పట్టణంలోని ఉర్దూ జూనియర్ కళాశాల అభివృద్ధి విషయంపై శుక్రవారం ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు మరియు కార్మికనేస్తం జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలేజీలో ఉన్న ప్రధాన సమస్యలైన తరగతి గదులు, ల్యాబ్, బాత్రూమ్స్ బాటనీ, ఫిజిక్స్ అధ్యాపకుల కొరతపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులను సిఫారసు చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి, వడ్ల ఇబ్రహీం, మాహినూర్, మైనారిటీ నాయకులు ఆర్టీసీ బాబా, నూరి, ఎస్ఎం హర్షద్, ఫిట్టర్ రఫీ, పాలగిరి బాబా, మస్తాన్, ముస్లిం ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గోపవరం పంచాయితీ గ్రామ సభలో పాల్గొన్న వారు పంచాయితీ పరిధిలో పలురకాల అభి వృద్ధి పనులకు ప్రజలతో కలసి ఆమోదం, పెండింగ్ లో ఉన్న కొన్ని రోడ్లు కాలువ పనులకు ప్రతిపాదనలు, పలురకాల సమస్యలపై స్థానిక ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చారని, ప్రజలు సద్వినియోగం చేసుకుని, నిర్వీర్యమైన పంచాయితీల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ మోషే, ఉపసర్పంచ్ కొండయ్య, పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసరు రామాంజనేయులరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ను పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారు. రాష్ట్ర వ్యాప్తం గా ఎమ్మెల్సీగా బిసి నాయకునిగా గుర్తింపు కలిగిన నేత కావడంతో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ను బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. కాగా ప్రొద్దుటూరు పట్టణంలో పలువురు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ స్నేహితులు, వైసీపీ నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అట్టహాసంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు




**మైదుకూరు, సూర్యవాస్తవం:** పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా స్థానిక తెలుగంగ కాలనీలో ఉన్నటువంటి కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ విద్యార్థుల చేత కేకు కోసి పంచి పెట్టారు. జన్మదిన పురస్కరించుకుని పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో పూల మొక్కలను విద్యార్థుల చేత స్కూల్ ఆవరణలో నాటించారు. ఈ సందర్భంగా గోశెట్టి చిలుంగారి కృష్ణ మూర్తి మాట్లాడుతూ చిరంజీవి చేసిన పలుసేవ కార్యక్రమాలను స్మరించారు. స్వయం కృషితో పైకి వచ్చిన ఆయన ఎంతోమందికి స్ఫూర్తిదాత గా నిలి చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్య క్షులు గోశెట్టి రామ గోవిందు, కృష్ణమూర్తి, విశ్వేశ్వ రయ్య, శ్రావణ్, విజయ్, కరిముల్లా, సుమంత్, భరత్, చిరంజీవి అభిమానులు జనసేన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి రెడ్యం కృతజ్ఞతలు

### - శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, రమేష్ యాదవ్‌లకు కీలక పదవులు



**మైదుకూరు, సూర్యవాస్తవం:** వైసిపీ పదవుల కేటాయింపులో పూర్వపు వైఎస్సార్ జిల్లా కు అతి కీలక పదవులు కేటాయించడం అందులో నాకు అత్యంత ఆప్తులకు ఆ పదవులు కేటాయించడం అత్యంత సంతోషదాయకమని వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టులోని తన సోదరుడు వైసిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డితో కలిసి, ఆయన స్వగృహంలో రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాయచోటి మాజీ సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ మాజీ వైస్ చైర్మన్ సింగారెడ్డి సతీష్ రెడ్డి లకు వైసిపీ రాష్ట్ర కార్యదర్శులుగా కీలక పదవుల కేటాయించడంతో పాటు, శాసనమండలి మండలి సభ్యుడు రమేష్ యాదవ్‌కు వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడుగా కీలక పదవి కేటాయించడం, కమలాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డికి వైఎస్ఆర్ జిల్లా వైకాపా అధ్యక్ష పదవి, రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డికి వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్ష పదవి కేటాయించడం వారందరూ తనకు అత్యంత ఆప్తులు కావడం రెడ్యం కుటుంబానికి అత్యంత సంతోషదాయకమని వివరిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

అందరి ఆధ్వర్యంలో వైసీపీ త్వరితగతిన పార్టీ మరింత బలోపేతమై తప్పక అధికారంలోకి వస్తుందన్న ధీమాను రెడ్యం వ్యక్త పరి చారు. పార్టీ కోసం శ్రమించే తత్వం.. శక్తి సామర్థ్యాలు గుర్తించి పదవులు కేటాయింపు పొందిన వారందరికీ, పదవులు కేటాయించిన వైసిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రెడ్యం ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తపరిచారు.

## కృష్ణాష్టమి వేడుకలకు సిఐకు ఆహ్వానం



**పామిడి (సూర్య వాస్తవం):** పామిడిలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పంచాయితీ ఈవోకు ఆహ్వానం పలికారు. కృష్ణం వందే జగద్గురుమ్ "త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పామిడి కమిటీ వారి ఆధ్వర్యంలొ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పామిడి లో కొత్త బస్ స్టాండ్ దగ్గర ఆగస్టు 26 వ తేదీ నుండి సెప్టెంబర్ 5తేదీ వరకు 11 రోజులు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను పామిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖరరెడ్డి పంచాయతీ కార్యదర్శి ఈ ఓ పి.చంద్రశేఖర్‌కు ఆహ్వానించడం జరిగిందనీ వారి ఆహ్వానం సంతోషం గా స్వీకరించి తప్పక వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి పామిడి కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణ, సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ శ్రేష్టి, నారప రెడ్డి, వెంకటేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయుడు

### - మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా




**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి**

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయుడని టీడీపీ నాయుకులు మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా అన్నారు. శుక్రవారం ఈ సందర్బంగా మంగలిగిరి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి సందర్బంగా అయన చిత్ర పాటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఎక్కువ 1946లో జరిగిన ఎన్నికల లో ప్రకాశం ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా ఎన్నుకోపడ్డారు. పంతులు అధ్యక్షత వహిస్తున్న ప్రజలు మద్రాస్ హైకోర్టు వద్ద ఎక్కువ సంఖ్యలో గుమికూడటంతో పోలీసులు కాల్పులు జరిపారని, జనాలను చెల్లా చెదురు చేయటానికి జరిపిన పోలీసుల కాల్పులలో పార్థ సారథి అనే యువకుడు అక్కడికక్కడే మరణించడం, ఆ మృతదేహానికి ఎవరై నా దగ్గరికొస్తే కాలుస్తామని హెచ్చరించగా ప్రకాశం పంతులు కోపంతో తన రొమ్మును చూపించి ధైర్యముంటే కాల్చమని సవాలు చేసారని, ప్రకాశం చూపించిన ధైర్య సాహసాలకు ఆంధ్ర కేసరి (ఆంధ్ర సింహం) అని బిరుదు ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో బాజీ, బషీర్, శుభాని, ఖాన్ సాబ్, ఖాధీర్, సోహెల్,షేక్ షోకత్ లు పాల్గొన్నారు.



### దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన

## యోధుడు ప్రకాశం పంతులు

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. దివంగత ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధు లైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఆయన జిల్లా పోలీసుకార్యాలయంలో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లా డుతూ.... ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్యలకు జన్మించారన్నారు. అద్దంకి, వినోద రాయుడి పాలెం, నాయుడుపేట, ఒంగోలు, రాజమహేంద్రవరాలలో ప్రకాశం బాల్యం, ప్రాథమిక విద్య కొనసాగిందని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడని కొనియాడారు. 1940, 50 దశకంలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలు గొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించా రన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి... అనంత పురం, కళ్యాణదుర్గం డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, రవికుమార్, సి.ఐలు ధరణీకిశోర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, ఆర్ ఐ లు రాముడు, మధు, డిపిఓ సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, జిల్లా పోలీస్ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులు గోపి, రమణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మీనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ సభల్లో సమస్యలే సమస్యలు



**వీరబల్లి, సూర్య వాస్తవం:** మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభల్లో సమస్యలే సమస్యలు ప్రతి గ్రామపంచాయతీలో కూడా రాగువీరు సమస్య రోడ్ల సమస్య పెన్షన్ల సమస్య లు తలెత్తుతున్నాయి గ్రామస్తులు అధికారులకు సమస్యలు అర్జీల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన అర్జీలు ఇచ్చిన అర్జీలు సమస్యలు పరిష్కారం అవుతాయా కావా అని ఒకరికొకరు గుసగుసలాడుకుంటున్నారు ఈ గ్రామసభలు ముఖ్యంగా సంగంవండ్ల పల్లె సర్పంచ్ రామాంజనేయులు, టిడిపి నాయకుడు డిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని త్రాగు నీరు సిమెంట్ రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందించారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి, గుర్రప్ప గారి పల్లె సర్పంచ్ విజయలక్ష్మి, మట్లీ సర్పంచి, నాగార్జున చారి తాటికొండ పల్లె సర్పంచి గోపీనాథ్ రెడ్డి, పలు గ్రామా పంచాయతి సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాల సిబ్బంది ఏపీఓ ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రుల సమస్యలు పరిష్కరించండి

**- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కి బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు వినతి**



**మైదుకూరు, సూర్య వాస్తవం:** భారతీయ జనతా పార్టీ మైదు కూరు మాచనూరు సుబ్బా రాయుడు బీజేపీ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వ ర్యంలో 22 వతేదీన విజయవాడలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ వారధి కార్యక్రమంలో ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌కి బీజేపీ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బా రాయుడు మైదుకూరు నియోజక వర్గంలోని ఆసుపత్రి సమస్యలు, ఆసుప త్రులకు కావలసిన వైద్య పరికరాలు, వసతులు కల్పిం చడం మొదలగు వాటి మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సత్య కుమార్ వినతి పత్రమును క్షుణ్ణంగా చదివి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైదుకూరు మండల అధ్యక్షులు రామ కృష్ణ, చాపాడు మండల అధ్యక్షులు చంద్ర శేఖర రెడ్డి, ఖాజీపేట ఎస్సీ మోర్చ అధ్యక్షులు, నాగ దాసరి ఉదయ్, బీజేపీ నాయ కులు రెడ్డి సంగం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# గొడ్లవీటి రామలక్ష్మమ్మ మృతికి రెడ్యం సోదరుల సంతాపం



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు మండలం, నంద్యాలంపేట పంచాయతీ పెద్ద శెట్టి పల్లె గ్రామానికి చెందిన మాకు అత్యంత ఆప్తులైన, కుటుంబ సభ్యురాలైన శ్రీమతి గొడ్లవీటి రామలక్ష్మమ్మ (62) ప్రొద్దుటూరు లోని సూర్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూశుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. వైసిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు పెద్ద శెట్టి పల్లెలోని వారి స్వగృహంలో రామ లక్ష్మమ్మ మృతదేహం పై రెడ్యం సోదరులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఓదార్చి ధైర్యం చెప్పారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, మనోనిబ్బరాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు. ఈ సంద ర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా మా కుటుంబానికి ఆప్తులైన కుటుంబానికి చెందిన మమ్మల్ని ఆప్యాయంగా పలకరించే గొడ్లవీటి రామ లక్ష్మమ్మ మృతి చెందడం అత్యంత బాధాకరం, దుర దృష్టకరమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైసిపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేట్లపల్లె శివరాం యాదవ్, వైసిపీ నేత, నేట్లపల్లి రామాంజనేయులు యాదవ్, మున్నెల్లి సుబ్బ రాయుడు, మున్నెల్లి వెంకట సుబ్బయ్య,గొడ్ల వీటి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం పాటుపడండి

**- గుమ్మనూరు ఈశ్వర్**




**పామిడి (సూర్య వాస్తవం) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా గ్రామ అభివృద్ధి సుగా అడుగులు వేయా లని ఉద్దేశంతోనే శనివారం రాష్ట్రమంతటా గ్రామసభలు నిర్వహించారు అందు లో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభకు ప్రజలు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే కూటమి నాయకులు గ్రామసభ లు నిర్వహించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు ఏది ఏమైనా గ్రామ అభివృద్ధి కోసమే ప్రతి ఒక్కరూ కసితో పని చేస్తే మనము మన కుటుంబం మన గ్రామం మన రాష్ట్రం బాగుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్. ఆర్. రమేష్ . బొల్లు శ్రీనివాస్ రెడ్డి. గౌస్ పేరా. బొమ్మ మోహన్. డేంజర్ రఫీ. కుమార్. మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఫెడ్ ఎక్స్ కొరియర్ సర్వీస్ పేరిట మోసాలు..

## -సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి : జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** ఫెడ్ ఎక్స్ కొరియర్ సర్వీస్ పేరిట జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల అక్కడక్కడ జరుగుతున్న ఫెడ్ ఎక్స్ కొరియర్ సర్వీస్ నేరాల పట్ల అవగాహన చేస్తూ జిల్లా ఎస్పీ గారు శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు...

ముందుగా అపరిచితుల నుండీ ఫోన్ కాల్ మీ మొబైల్ ఫోన్ కు వస్తుంది. అవతలి వ్యక్తి విదేశాల నుండీ ఫోన్ చేస్తున్నానని నమ్మబలుకుతూ మాటలు కలిపేస్తాడు. మిమ్మల్ని ఆకట్టుకునేలా ఫోన్ సంభాషణలో నటించి ఆ కాల్ అంతటితో కట్ చేసేస్తాడు. ఇంకో అపరిచిత నంబర్ నుండీ ఫెడ్ ఎక్స్ కొరియర్ సర్వీస్ నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకుంటారు. మీ పేరు మీద ఒక పార్సెల్ వచ్చిందని చెప్పి మిమ్మల్ని నమ్మిస్తారు. నాకు కొరియర్ రావాల్సినవి వస్తువులేమీ లేవని వారికి మీరు చెప్పినప్పటికీ వాళ్లు మీ పేరు, ఫోన్ నంబరు చెప్పడంతో.. ఆ వివరాలు నావే అని చెప్పేస్తారు. ఆ తర్వాత... ఆ కొరియర్లో డ్రగ్స్, ఎక్స్ప్లోజివ్స్ ఉన్నాయని చెప్పి నమ్మించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చెప్పి మీ యొక్క ఆధార్, పాన్, బ్యాంక్ డీటెయిల్స్ ను మీ ద్వారా తెలుసుకొని మీ మీద ముంబై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పి భయభ్రాంతులకు గురిచేస్తారు. ఆతర్వాత ముంబై సైబర్ క్రైమ్ పోలీస్ విభాగం నుండి ఫోన్



చేస్తున్నామని నమ్మించి మిమ్మలను ఒక హోటల్ రూమ్లో కానీ ఇంటిలోనే ఒక గదిలో కానీ ఒంటరిగా ఉండమని చెప్పి స్కైప్ కాల్స్ లో మాట్లాడుతూ మీకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం తీసుకుంటారు.. తరువాత ఫైన్ కట్టాలని మోసగించి మొత్తం డబ్బులను వారి అకౌంటు వేయించుకుంటారు ఈ విధంగా కొత్త తరహా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :**

- మీ మీద నిజంగా ఏదయినా పోలీస్ కేసు లో వుంటే సంబంధించిన పోలీస్ ఆఫీస్ నేరుగా వస్తారు అంతేగాని వాట్సాప్ లో కాల్ చేసి స్కైప్ విడియో కాల్ అంటూ ఎవరు చేయరు. అలా చేసినట్లయితే వారు సైబర్ నేరగాళ్ళు అని మనం అర్థం చేసుకోవాలి.
- సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలి లేదా కనీసం మీ కుటుంబ సభ్యులతో విషయాన్ని పంచుకోవాలి.
- వాట్సాప్‌లో మీ/ మీ ఫ్యామిలీ ఫొటోస్ ను ప్రొఫైల్ ఫోటోగా పెట్టకపోవడం మంచిది.
- మీ వ్యక్తిగత డీటెయిల్స్‌ను అనవసరంగా అపరిచితులకు ఇవ్వడం అంత మంచిది కాదు.
- వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు ఎవరితోనూ పంచుకోకుడదు.
- మీకు తెలియని వ్యక్తి పరిచయం అయితే ఎట్టి పరిస్థితులలో వారు పెట్టే రిక్వెస్ట్‌ని యాక్సెప్ట్ చేయకూడదు.
- మీ వ్యక్తిగత వివరాలను సోషియల్ మీడియాలో గోప్యంగా ఉంచాలి
- బహుమతులు గెలుచుకున్నారు అని వచ్చే ఈమెయిల్ అండ్ మెసేజెస్‌ల గురించి స్పందిచవద్దు
- మీరు మీ ఫ్యామిలీతో గాని లేక మీరు గాని ఎక్కడికయినా వెళ్ళినప్పుడు మీ పర్సనల్ డేటా అనవసరంగా పొందుపరచరాదు.
- సైబర్ నేరాల బారిన పడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు లేదా ww.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నార్పల స్మశానంలో కొత్తగా సమాధులు నిర్మించరాదు


## - ఎంపీడీఓ దివాకర్

**నార్పల, సూర్య వాస్తవం:** నా ర్పలలోని హిందూ స్మశాన వాటికలో ఎవ్వరు కూడా సమాధులు నిర్మించరాదని ఎంపీడీఓ దివాకర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి అశ్వర్థమ నాయుడు తెలిపారు. శుక్రవారం నార్పలలో జరిగిన గ్రామసభలో నార్పల యువత చేపట్టిన అభి వృద్ధి పనులు చేయాల్సిన పనుల గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు హిందూ స్మశాన వాటికలో పేరుకుపోయిన ముళ్ళ పొదలను తొలగించి ఆధునిక´రించినట్లు నార్పల యువకులు అధికారుల దృష్టికి తీసు కువచ్చారు. అక్కడ చేపట్టాల్సిన మౌలిక వసతుల గురించి విజ్ఞప్తి చేశారు.దీనికి వెంటనే స్పందించిన ఎంపీడీఓ దివాకర్, మేజర్ గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థమ నాయుడులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



రవీంద్రనాథ్ రెడ్డి హుటా హుటిన వెళ్లి హిందూ స్మశాన వాటికలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి పనులను పరిశీ లించారు. నార్పల యువతతో చర్చించి అభివృద్ధి పనులు కార్యరూపం దాల్చడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్పల గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో ఇప్పటికే సమాధులు అధికంగా నిర్మించడంవల్ల మరణించిన వారిని పూడ్చడానికి అవకాశం లేకుండా ఉందన్నారు. ఇకమీదట స్మశానంలో తమవారికి ఎవరు కూడా సమాధులు నిర్మించకూడదని ఎంపీడీఓ దివాకర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు తెలిపారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా కొత్తగా సమాధులు నిర్మిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా ఒక బోరు వేయించడానికి, అదేవిధంగా స్మశాన వాటిక చుట్టూ మొ క్కలు పెంపకం. ఆ మొక్కల సంరక్షణ కోసం కాపలాదారున్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నార్పల యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**సిద్దవటం, సూర్యవాస్తవం:** సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం, టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయులు దత్తాత్రేయ, రవిల సహకారంతో విద్యార్థులు చంద్రయాన్ రాకెట్లు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీరాములు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన గొప్ప తనాన్ని కొనియాడి ఆయన జీవిత చరిత్రను పిల్లలకు వివరించారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి, విజ్ఞాన శాస్త్రం లో మంచి పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయులు చేతులు మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. చంద్రయాన్ నమూ నాలు తయారు చేయడంలో ప్రథమ బహుమతి రిషిత్, ద్వితీయ బహు మతి జాస్మిన్, తృతీయ బహుమతి ఆసిఫ్ గెలుచుకున్నారు. అలాగే వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి శ్రీవిద్య, ద్వితీయ బహుమతి మువనశ్రీ, తృతీయ బహుమతి సాయి రిషిత గెలుచుకున్నారు. ఉపాధ్యాయులు రామలింగ రాజు మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు గొప్పతనాన్ని, స్వాతంత్ర్య సమరంలో అతని పాత్ర గురించి మాట్లాడుతూ ఆయన జీవితాన్ని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులు దేశ భక్తిని కలిగి వుండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఢిల్లీ నీట్‌కి శంకరాచార్య పాఠశాల పూర్వ విద్యార్థి ఎంపిక

**- అభినందించిన కరస్పాండెంట్ రామ మోహన్ రెడ్డి**




**దువ్వూరు, సూర్య వాస్తవం :** దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య హై స్కూల్ పూర్వ విద్యార్థి గద్ద రాజేంద్రకుమార్ తండ్రి చిట్టిబాబు, ఢిల్లీ నిట్(నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. జీ మెయిన్స్‌లో భాగంగా విద్యార్థి ఉత్తమ ర్యాంకు సంపా దించడంతో రాజేంద్ర కుమార్ ప్రతిష్టాత్మక నీట్‌కు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. చిన్న కారు రైతు చిట్టిబాబు కుమారుడు రాజేంద్ర కుమార్ ఇంతటి విజయాన్ని సాధించడం పట్ల గుడిపాడు గ్రామస్తులు, మండల ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

# దోమలపై డ్రోనాస్త్రం....




**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** వర్షాకాలం ప్రారంభమైంది. దోమల దండ యాత్ర కూడా మొదలైంది. ఇక దోమల వ్యాప్తితో మొదలయ్యే అనేక రోగాలు పట్టణ గడగడలాడిస్తున్నాయి... అనంతపురం నగరంలో దోమల బెడదను ఎదుర్కొనేందుకు అధికారులు డ్రోన్‌లను ప్రవేశపెట్టరు. ఇరుకైన దారులు, కాలువలు వంటి దుర్వినియోగ ప్రదేశాలలో రసాయనాలను పిచికారీ చేయడానికి ఫ్లయింగ్ పరికరాలు ఉపయోగించారు .మరువ వంక పరిసర ప్రాంతాల్లో నివాసంలో దోమలతో సతమతమవుతున్న వారి ఉపశమనం కోసం డ్రోన్స్ సపోర్ట్‌తో దోమల బాధను పోగొట్టేందుకు శుక్రవారం నాడు 14వ డివిజన్‌లోని సూర్య నగర్ మరువంకలో డ్రోన్ ద్వారా దోమల నివారణ మందును కార్పొరేటర్ అబు సాలెహా దగ్గరుండి మరి పిచికారి చేయించారు.

# మా దాహార్తిని తీర్చండి..

**- ప్రతి గ్రామసభల్లో గళం విప్పిన ప్రజలు**
**- తాగునీటి సమస్యపైనే ప్రధాన చర్చ**



**నార్పల, సూర్య వాస్తవం:** మండు వేసవిని తలపించి గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నెలకొనిందని మా దాహర్తి తీర్చాలని ప్రతి గ్రామ సభలోను ప్రజలు అధికారుల దృష్టికి విన్నవించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలోను మండల పరిధిలోని 17గ్రామ పంచా యతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రధానంగా తాగునీటి సమస్యపైనే చర్చ జరిగింది.ప్రత్యేక చర్యలు చేపట్టి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని వినతి పత్రాలు అందించడంతోపాటు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.నార్పల మేజర్ పంచాయతీ పరిధిలోని పులసలనూతల గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకురావడం గమనార్హం. మండల కేంద్రమైన నార్పలలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని అధికారులను టిడిపి నాయకులు పరంధామ కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు హెల్త్ సెంటర్లకు పాఠశాలలకు రోడ్లు ఏర్పాటు చేయాల న్నారు. ఇంటింటికి మరుగుదొడ్డ నిర్మించాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన, ప్రతి గ్రామంలో కూడా ఉపాధి హామీ పనులు కల్పించి గ్రామీణ ప్రాంత ప్రజల వలసలు నివారించాలన్నారు. మహిళా సంఘాల, స్వయం సహాయక సంఘాలఅభివృద్ధి చెందే విధంగా విరివిగా రుణ సౌకర్యాలు కల్పించాలని తదితర తీర్మా నాలు చేయడం జరిగింది. అదే విధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పైన ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ముఖ్యంగా సామాజిక సేవ కార్యకర్తలు శివశంకర్ నార్పల స్మశాన దుస్థితిని గ్రామ సభలో వివరించారు. నార్పల స్మశానం కుచించు కోవడంతోపాటు ముళ్ల పొదలతో అల్లుకు పోయిందని అదేవిధంగా ఇష్టానసారంగా సమాధులు నిర్మించడంతో పాటు దహన సంస్కారాలకు, అంత్యక్రియ లకు స్థలం లేకుండా పోతుందని ఆక్రమణకు గురైన స్మశానాన్ని సర్వే చేయించడంతో పాటు ఇకనుండి స్మశానంలో సమాధులు నిర్మించ కుండా తీర్మానం చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా 4 లక్షలు చందాలు వేసుకొని స్మశాన అభివృద్ధికి ముందుకు వచ్చారని వీరి గొప్ప సంకల్పనికి అధికా రులు ప్రజా ప్రతినిధుల మద్దతు కూడా అవసర మని అన్నారు. అదే విధంగా నార్పల నడిబొడ్డున ఉన్నటువంటి కూతలేరు వంక రోజురోజుకు వ్యర్థాలు మన్ను, రాళ్లు వేసి వంక పూడిపోవడానికి కారకుల వుతు న్నారని కాలక్రమంలో భవిష్యత్తు తరాలకు ఇది తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వెంటనే కూతలేరు వంకలో పూడిక తీత పనులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీఓ దివాకర్, సర్పంచ్ సుప్రియ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి, కార్యదర్శి అశ్వర్థమ నాయుడు, ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, ఉప సర్పంచ్ శ్రీరాములు, జనసేన నాయకులు గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, టీడీపీ నాయకులు మహేష్ నాయుడు, సామాజిక సేవ కార్యకర్తలు శివ శంకర్, నాగభూషణ,లక్ష్మీనారాయణ, వామపక్షాలు నాయకులు సచివాలయల వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

**- ఎంపీడీవో శివప్రసాద్, ఏపీవో వసంత కుమార్**



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మన పంచాయతీ! మన సాధికారత గ్రామ సభలు మండలంలోని ప్రతి పంచా యతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరు, చిన్న సింగన పల్లె గ్రామాలలో లో నిర్వహించిన గ్రామసభ సర్పంచ్ దండు చెన్న రాయుడు, మల్లికార్జున, అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఎంపీడీవో శివ ప్రసాద్, ఏపీవో వసంత కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రమంతా గ్రామసభలను పెట్టి పంచా యతీలలోని సమస్యలను గ్రామసభల ద్వారా తెలుసు కోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పంచాయతీలోని సమస్యలకు గుర్తించి ఎప్పటిక ప్పుడు త్వరితగతిన పరిష్కారం చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ప్రజలకు తెలపాలని వారికి ఈ ఉపాధి పనులపై అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ఎదిగేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని హితవు పలికారు. పంచాయతీ నిధులను సక్రమంగా సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో ఎన్ని రకాల పనులు ఉపాధి హామీ పథకం కిందికి వస్తాయో వాటిని వివరంగా సభకు వచ్చిన ప్రజలకువివరించారు. ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల వేతన ఉపాధి, పనిచేసిన 15 రోజుల లోపు వేతనాల చెల్లింపు, కొత్త ఫీడర్ కాలువల తవ్వకం, కొత్త పంట కాలువల తవ్వకం, పోలాల గట్లపై మొక్కల పెంపకం, పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కందకాల తవ్వకం ,రైతుల భూముల్లో గడ్డి పెంపకం, పశువుల షెడ్ల నిర్మాణం, కోళ్ల ఫారం నిర్మాణం, ఇతర వంటి వి ఉపాధి పనులలో చేసుకోవచ్చు అన్నారు. గ్రామాలలో రోడ్లు సిమెంట్ రోడ్లు తారు రోడ్లు వంటివి కూడా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసి ఇందిరా ప్రియాంక, చిన్న సింగన పల్లె ఉప సర్పంచ్ ఇర గంరెడ్డి పద్మనాభ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు వీరారెడ్డి, ఆనంద్ రావు, అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య ,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,ఉపాధి కూలీలు, ప్రజలుపాల్గొన్నారు.





# జిల్లా ఎస్పీని కలిసిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్

**లేపాక్షి, (సూర్య వాస్తవం) :** జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఇటీవల నూతనంగా ఎస్పిగా బాధ్యతలు స్వీ కరించిన వి.రత్నని మర్యాదపూర్వకంగా కలిసి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరుణం రమానందన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్ర ్వారం జిల్లా ఎస్పీ వి.రత్నకి పూల బొకాయి అందించి అభినందనలు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయానికి నిత్యం ఆంధ్ర, తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల నుండి వందలాది మంది పర్యాటకులు విచ్చేసి ఆనాటి చారిత్రక చరిత్రను తెలుసుకుంటున్నారని కరణం రమానందం తెలిపారు, స్థానిక పర్యాటకులు తోపాటు దేశ విదేశాల నుండి వచ్చే పర్యటకుల భద్రత కోసం ప్రత్యేకంగా ఆలయం వద్ద పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఆలయ కమిటీ చైర్మన్ కోరారు, ఇందుకు స్పందించిన ఎస్పీ త్వరలోనే లేపాక్షి ఆలయానికి విచ్చేస్తానని అక్కడ శాంతి భద్రతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఎస్పీ తెలియజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

# ఆదర్శనీయులు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు



**నార్పల, సూర్య వాస్తవం:** ఆంధ్ర రాష్ట్ర ఖ్యాతిని నలుదిశల వ్యాప్తి చేసిన గొప్ప ఆదర్శనీయుడు ఆంధ్ర కేసరి టంగటూరి ప్రకాశం పంతులని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రమైన నార్పలలో శుక్రవారం నార్పల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగినటువంటి గ్రామసభలో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలను మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, ఎంపీడీవో దివాకర్, మండల నోడల్ అధికారి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పేదరికం నుంచి బారిష్టర్ వరకు చదివి మద్రాస్ రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. భారతదేశ స్వతంత్ర సమరయోధుడిగా సైమన్ కమిషన్ గోబ్యాక్ అంటూ తెల్ల దొరల భరతుబాకులకు ఎదిరించి గుండె చూపించి రండిరా కాల్చండి అంటూ భారత జాతి ధైర్యానికి ప్రతిరూపంగా నిలిచి తన సత్తా చాటినటువంటి గొప్ప మహనీయుడు ప్రకాశం పంతులు అన్నారు. ఆయన అడుగుజాడలలో నేటి రాజకీయ నాయకులు అధికారులు నడవాలన్నారు. నేటి భావి భారత పౌరులు కు ఆదర్శనీయుడు ప్రకాశం పంతులని వేనోళ్ళ పొగిడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుప్రియ ,ఉపసర్పంచ్ శ్రీరాములు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చన్న నాయుడు కలిసిని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు



**మైదుకూరు, సూర్యవాస్తవం:** విజయవాడ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, అగ్రికల్చర్ మంత్రి అచ్చెన్నాయుడు మర్యాద పూర్వ కంగా కలిసిన రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మైదుకూరు ధనపాల జగన్ జిల్లాలో రైతుల పరిస్థితుల గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, గడ్డంవారిపల్లి నాయకులు భూమిరెడ్డి రమణ, 24వ వార్డ్ ఇంచార్జ్ కుసెట్టి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మతులు





**పామిడి రూరల్ ( సూర్య వాస్తవం):** పామిడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పామిడి మండలం సొరకాయల పేట నుంచి కండ్లపల్లికి వెళ్లే దారిలో రోడ్డు కోసుకొనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గుంత కల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు. పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకుడు ఆర్.ఆర్ రమేష్ ఆధ్వర్యంలో కండ్లపల్లి టిడిపి నాయకులు పైపులు అమర్చి రోడ్డుకు మట్టి తోలి తాత్కాలికంగా మరమ్మతులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, సుదర్శన్, కురుబ లక్ష్మీనారాయణ ధనంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


# స్వర్ణ గ్రామాలుగా తీర్చేదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్రంలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చేదిద్దటమే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి తెలిపారు. శుక్రవారం మండలంలోని చెన్నమ రాజు పల్లె గ్రామ పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహిం చారు. గ్రామ సభలో పాల్గొన్న మాదాసు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 13, 336 గ్రామ పంచాయతీలకు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను పక్కదారి మల్లించకుండా విడుదల చేసిన ఘనత ఎన్ డి ఏ కూటమికే దక్కుతుందన్నారు. గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ ప్రధాన లక్ష్యం అని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పౌర పరిజ్ఞానం అందించేందుకు ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కులా యమ్మ, సర్పంచ్ రాజు వారి ఆదిలక్ష్మి, గ్రామ పెద్దలు రాజు వారి వెంకటసుబ్బయ్య, బలరాముడు, అడివి అన్న, పేరం గంగయ్య మేకల వెంకటసుబ్బయ్య రాజా బాల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న పెద్దబాబు

**నందలూరు, సూర్య వాస్తవం:** మేడ విజయ శేఖర్ రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఈ దినం మండల పరిధిలోని మదన మోహనపురం గ్రామాల్లో స్థానికంగా ఒక పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరుసులను ఆశీర్వదించారు. వారి వెంట రాష్ట్ర ముదిరాజ్ బీసీ మాజీ డైరెక్టర్ లక్ష్మీ నరసయ్య. టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, చుక్క వెంకటేష్, చుక్క కొండయ్య, శ్రీనివాసులు సర్పంచ్, యానాది, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా
# చెవిరెడ్డి నియామకం



**అమరావతి-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తరువాత వైసీపీ బలోపేతానికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇప్పటికే పార్టీ లో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ పార్టీ అనుబంధ విభాగాల (25 విభాగాలు) పర్యవేక్షణ బాధ్యతలను చెవిరెడ్డికి అప్పగించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా, పార్టీలో అనుబంధ విభాగాలకు అధ్యక్షుడుగా పనిచేసిన ఆయనకు ప్రతిపక్షంలో పార్టీని ఎలా బలోపేతం చేయాలన్న విషయాలలో అపారమైన అనుభవం ఉంది. అంతేకాక పార్టీ అధినేత జగన్ ఏ పని అప్పగించినా సరే విజయవంతంగా పూర్తి చేయడం చెవిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. కనుకనే అత్యంత కీలకమైన పదవుల్లో ఒకటైన పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డికి అప్పగించినట్లు సమాచారం. పార్టీ అధినేత వైఎస్ జగన్ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయక రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానని చెవిరెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా అంతరిక్ష దినోత్సవ సంబరాలు




**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం, ఆగస్టు 23:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం టేకుమంద పంచాయతీ అదే గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమంద లో మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం పాఠశాల లోని ఏపీజే కలాం సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గతఏడాది ఆగస్టు 23 వతేదీ మన దేశం పంపిన చంద్రయాన్ 3 సురక్షితంగా చంద్రునిపై దిగిన సందర్భంగా శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ పోషకులు, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ... చంద్రునిపై సురక్షితంగా అడుగుపెట్టిన నాల్గవదేశం భారత్ కావడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. క్లబ్ ప్రతిపాధకులు షంషీర్ ఖాన్, విజయకుమారి లు చంద్రయాన్1,2,3ల విశేషాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు చంద్రయాన్ 3 నమూనాను, జాతీయ జెండాతో పాటు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వేణురెడ్డి దేవకీ,వెంకటస్వామి, జయప్రకాశ్,కేశవులు, వెంకటరమణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిపురం ఎంపీడీవోగా కుమార్



**శాంతిపురం-సూర్య వాస్తవం:** శాంతిపురం మండల ఎంపీడీవోగా ఏపీ ఆర్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన వెదురుకుప్పం, మండలం లో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం బదిలీపై శాంతిపురం మండల అభివృద్ధి అధికారిగా గురువారం బాధ్యతలను చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభల్లో పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీలో గ్రామసభ ఏర్పాటు



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామపంచాయతీ లో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభను గ్రామ సర్పంచ్ కొమ్ముదీపు అధ్యక్ష వహించగా ఈ సభకు వచ్చినటువంటి ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించారు. ఈ గ్రామ సభ యొక్క ఉద్దేశాలను గురించి ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ఈ గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు ఈ గ్రామ సభలను చేసుకొని వారి యొక్క సమస్యలకు పరిష్కారాలను పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి మరియు సాంబశివరెడ్డి మరియు సీఐ జయన్న అధికారులు గ్రామపంచాయతీ ఈవో మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే
# పాఠ్యపుస్తకాలు సిద్ధం

### మంత్రి నారా లోకేష్



**అమరావతి-సూర్యవాస్తవం ప్రతినిధి:** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పాఠశాల విద్య ఉన్నతాధి కారులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పాఠ్యపుస్తకాలను సకాలంలో అందిం చేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనకాపల్లి అనాథ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వా పరాలపై ఆరా తీశారు. భవిష్యత్తులో మరోమారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏజన్సీ స్కూళ్లతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్ చేస్తూ పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్స్టర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిబిఎస్ఇ సిలబస్ అమలవుతున్న వెయ్యి పాఠశాలల్లో అసెస్ మెంట్ టెస్ట్ కొనసాగుతోందని, ఇందుకు సంబంధించిన ఫలితాలు వచ్చాక విధాన పరమైన నిర్ణయాలు తీసుకుందాం అని అన్నారు. మండలస్థాయిలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని, ఆ తర్వాత డివిజన్ స్థాయిలో చేపడతామని అన్నారు. సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని లోకేష్ అన్నారు. నవంబర్ లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేర్, స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించాలని, విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన స్పోర్ట్స్ కిట్స్ అందజేయాలన్నారు. పాఠశాల విద్య శాఖను పట్టిపీడిస్తున్న కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ నిర్వహణకు సంబంధించిన యాప్ ల భారాన్ని టీచర్లకు తప్పించినట్లు చెప్పారు. గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించామని, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీలు కూడా ఇందులో భాగస్వామ్యం అయ్యి పర్యవేక్షణ చెయ్యాలని అన్నారు. పాఠశాలల్లో ఆయాలు, వాచ్ మెన్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లెర్నింగ్స్ అవుట్ కమ్స్ పై సమీక్షిస్తూ విద్యా సామర్థ్యాల మెరుగుదలకు పకడ్బందీగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ పదోన్నతులు, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై సుదీర్ఘంగా చర్చించారు. సాధ్యమైనంత త్వరగా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అన్నమయ్య-సూర్య వాస్తవం:** రాష్ట్రంలోనే రాయచోటి నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి శుక్రవారం రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లాలో వినతిపత్రం సమర్పించారు. గతంలో రాయచోటి నియోజకవర్గ ప్రజలకు తాగడానికి నీళ్లు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు 20 బోర్ల వరకు వేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, సమస్య అధికంగా ఉందని ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి నీ కోరారు. ఇందుకు ఉపముఖ్యమంత్రి రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా చర్యలు తీసుకుంటానని మంత్రివర్యులకు హామీ ఇచ్చారు.

# ఐరాలలో గ్రామసభ విజయవంతం




**ఐరాల-సూర్య వాస్తవం, ఆగస్టు 23:** ఐరాల మండలం కూటమి ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన పంచాయతీ స్థాయి గ్రామ సభలో భాగంగా ఐరాల పంచాయితీ గ్రామసభ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐరాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గిరిధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన, పంచాయితీ నిధుల దుర్వినియోగం వలన గ్రామాల అభివృద్ధి కుంటు బారిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వ నిర్ణయాల వలన గ్రామాలకు మహర్దశ పట్టనుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి 100 రోజుల పని దినాలను కల్పించడమే పథకం ముఖ్య ఉద్దేశమని, తద్వారా వలసలను నిరోధించవచ్చని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తున్న 3326 గ్రామసభల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధి హామీ నిధుల ద్వారా రైతులు తమ పొలాలను బాగుపరచుకోవాలని సూచించారు. గ్రామ సభలో వివిధ ఉపాధి హామీ పనులకు సంబంధించిన 76 దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.శ్యామల, వీఆర్వో టి. రాధయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉపసర్పంచ్ బద్రీనాథ్, భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఐరాల రాజేష్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు ఏ.వి.రంజిత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దయానంద`మందడి, ఎబ్బారి రామకృష్ణ, శివ, ఖయ్యుం బాషా, మురళి, శివకుమార్, రామ్మూర్తి రెడ్డి, గ్రామస్తులు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు




**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రకాశం పంతులు చిత్రపటానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షే సాధికారిత అధికారి ముస్తాక్ అహమ్మద్ పాల్గొని పుష్పమాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర సమర యోధులని, నిరుపేద కుటుంబంలో పుట్టి, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ ఎదురుగా గుండె నుంచి ఆంధ్ర కేసరి అని పేరు పొందారని ఆయన ఘనతను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కడుపునొప్పి తాళలేక ఓ వివాహిత పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడే సంఘటన గుర్రంకొండలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథ మేరకు.. కలకడ మండలం ప్యారం పల్లి కు చెందిన శ్రీలత(30) పుట్టినిల్లు అయిన గుర్రం కొండకు రెండు రోజుల క్రితం వచ్చింది. కడుపునొప్పి అధికంగా రావడంతో నొప్పి భరించలేక మనస్థాపం చెంది, పుట్టినింటిలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధ్యతరాలని చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది.

# కారు ఢీకొని భవన కార్మికులకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** కారు ఢీకొని భవన కార్మికులు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లారు. ఘటనపై టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. మదనపల్లె గాంధీ పురానికి చెందిన భవన కార్మికులు శివరాం (27) నాగరాజా (28) లు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనములో స్థానిక చంద్ర కాలనీ వద్ద భవన నిర్మాణం పనులు చేయడానికి బయలుదేరారు. స్కూటర్ చంద్ర కాలనీ బైపాస్ రోడ్డుపైకి వెళ్ళగానే వేగంగా వచ్చి భవన కార్మికులను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ బలమైన గాయాలై తీవ్రంగా గాయపడగా స్థానికులు గుర్తించి బాధితులను108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించారు. వారి ఆరోగ్యం మరింత విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వారిని తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సభల నిర్వహణ




**శాంతిపురం- సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి అన్నారు.గాంధీ మహాత్ముడు చెప్పినట్లు గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలను అభివృద్ధి పరంగా తీర్చిదిద్దుకోవడం మన బాధ్యతని అందుకు ప్రభుత్వం ఎంతో కృతనిశ్చయంతో నిధులు విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. శుక్రవారం రాళ్లబూదుగూరు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ ప్రజలు రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లకు 46 లక్షలు మంజూరు అయ్యాయని అలాగే మొత్తం 56 లక్షలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు, మల్బరీ షర్లు ఫారాలు, మేకలు గొర్రెలకు గాను షెడ్లు రైతులు ఏర్పాటు చేసుకోవాలని,పూల చెట్లు, కూరగాయల పంటలకు ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో గుంతలు మిట్టలు ఉన్నా కూడా ఉపాధి హామీ ద్వారా మట్టి పనులు చేసుకోవచ్చని తెలిపారు, బాత్రూంలు మరియు కొళాయి కలెక్షన్ కొరకు ఇప్పటివరకు 450 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు ఇంకనూ ఎవరైనా అర్హులు ఉంటే అర్జీలు పెట్టుకోవచ్చని ఉపాధి హామీ పనులు 100 రోజులను 150 రోజులు పనులు చేసుకొని ఉపాధి హామీ కూలీలకు 60 60%వాటతో పాటు పార్టీ కోసం నిధులు పంచాయతీకి వస్తాయని నిధులు వస్తాయని ఆ వచ్చిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి మురుగేష్ నేతలు బసవరాజు వాజిద్ జైరాజ్ పంచాయతీ కార్యదర్శి వనిత జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్ళీ తెరుచుకోనున్న శ్రీశైలం గేట్లు

**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** శ్రీశైల జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ఈ ఏడాది మరోమారు డ్యామ్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయనున్నారు. గత జులై 29న రెండేళ్ల తర్వాత గేట్లు ఎత్తి 15 రోజుల పాటు నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం నీటిమట్టం 884.20 అడుగులగా ఇన్ ఫ్లో 1,37,849 క్యూసెక్కులుగా ఉంది. 884.50 రాగానే రాత్రికి లేదా రేపు ఉదయం ఒకటి లేదా రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

# పోలీసులు విస్తృతంగా తనిఖీలు

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:**



నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్,ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జూదం ,మట్కా వాటిపై కేసుల నమోదు చేయడం జరిగింది. నంద్యాల జిల్లాలో నాటు సారా ,అక్రమ మద్యం నివారించాలనే లక్ష్యంగా జిల్లాలోని సివిల్ పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించి 7 కేసులు నమోదు చేసి 6 మందిని అరెస్టు చేయడంతో పాటు సుమారు 29.92 లీటర్ల అక్రమ మద్యాన్ని, 28 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జూదం, మట్కా మొదలగు వాటిని నిర్మూలించాలని ప్రజల జీవితాలపై వీటి ప్రభావం పడకుండా ప్రజలు సుఖంగా జీవించాలని సదుద్దేశంతో జిల్లాలో పేకాట స్థావరాలపై దాడి చేసి 2 కేసులు నమోదు చేయడంతో పాటు 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 35,900 రూపాయలను స్వాధీనం చేసుకోవడంతో పాటు మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 74,230 రూపాయలను తదుపరి చర్య నిమిత్తం సీజ్ చేయడం జరిగింది.విజిబుల్ పోలింగ్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించన వారిపై 417 కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 2,09,210 రూపాయలను జరిమాన విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని పట్టుకొని 23 కేసులు నమోదు చేయడం జరిగింది.

# గ్రామ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

## - ఎంపీడీవో శివప్రసాద్




**దువ్వూరు, సూర్య వాస్తవం :** మన పంచాయతీ! మన సాధికారత గ్రామ సభలు మండలం లోని ప్రతి పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరు, చిన్న సింగన పల్లె గ్రామాలలో లోనిర్వహించిన గ్రామసభ సర్పంచ్ దండు చెన్నరాయుడు ,మల్లికార్జున,అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో శివ ప్రసాద్, ఏపీవో వసంత కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాటాడుతూ రాష్ట్రమంతా గ్రామ సభలను పెట్టి పంచాయతీలలోని సమస్యలను గ్రామ సభల ద్వారా తెలుసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పంచా యతీలోని సమస్యలకు గుర్తించి ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కారం చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ప్రజలకు తెలపాలని వారికి ఈ ఉపాధి పనులపై అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ఎదిగేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని హితవు పలికారు. పంచాయతీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో ఎన్ని రకాల పనులు ఉపాధి హామీ పథకం కిందికి వస్తాయో వాటిని వివరంగా సభకు వచ్చిన ప్రజలకువివరించారు. ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల వేతన ఉపాధి, పనిచేసిన 15 రోజుల లోపు వేతనాల చెల్లింపు, కొత్త ఫీడర్ కాలువల తవ్వకం, కొత్త పంట కాలువల తవ్వకం, పోలాల గట్లపై మొక్కల పెంపకం, పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కందకాల తవ్వకం ,రైతుల భూముల్లో గడ్డి పెంపకం, పశువుల షెడ్ల నిర్మాణం, కోళ్ల ఫారం నిర్మాణం, ఇతర వంటి వి ఉపాధి పనులలో చేసుకోవచ్చు అన్నారు. గ్రామాలలో రోడ్లు సిమెంట్ రోడ్లు తారు రోడ్లు వంటివి కూడా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసి ఇందిరా ప్రియాంక, చిన్నసింగన పల్లె ఉప సర్పంచ్ ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు వీరారెడ్డి, ఆనంద్ రావు, అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య , పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

### చనిపోయిన పోలీసు కుటుంబాల

# సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ శాఖలో పనిచేస్తూ వివిధ కారణాల ద్వారా మరణించిన పోలీస్ వారి కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా పదిమంది కుటుంబాల సభ్యుల వివరాలు అడిగి తెలుసుకుని వారి యోగక్షేమాల గురించి విచారించి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అనంతరం ప్రభుత్వం నుండి వారికి ఇంతవరకు వచ్చిన బెనిఫిట్స్ వివరాలు ఇంకా రావలసిన బెనిఫిట్స్ వివరాలు త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటానని వాటికి అవసరమైన ధ్రువపత్రాలు త్వరగా జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసువారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పోలీసు శాఖలో కొంతకాలం సేవలు అందిస్తూ అనుకోని వివిధ అనారోగ్య కారణాలవల్ల పోలీసు శాఖ 10 మందిని కోల్పోవడం మాకు కూడా చాలా బాధాకరమని, మీ కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి, వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో నేను అర్థం చేసుకోగలనని ఇప్పటికే ప్రభుత్వం నుండి మీకు రావలసిన బెనిఫిట్స్ కొన్ని అందించడం జరిగిందని మిగిలిన వాటిని త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. మీరు ఎవ్వరూ అధైర్య పడకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా నన్ను కానీ పోలీస్ అధికారులను కానీ సంప్రదించవచ్చునని పోలీస్ శాఖ మీ కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్ కుమార్, ఏ ఏ ఓ నిజాముద్దీన్ , సూపర్ ఇంటెండెంట్ కవిత,ఖాదర్ వలీ ఎస్పీ సి సి నాగరాజు పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### గ్రామంలోని వనరులను

# చక్కగా సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** గ్రామంలోని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకొంటే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం వుంటుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో సర్పంచి కడియం మౌనిక అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామసభలు ఏర్పాటు చేస్తోందన్నారు. కుటుంబ జీవనోపాధులు పెరిగి తద్వారా సమాజం, గ్రామాభివృద్ధికి చక్కటి ప్రణాళిక వేసుకోవాలన్నారు. గ్రామంలో మరింత మౌలిక సదుపాయాలు పెంచుకునేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీలకు 16 కోట్ల 85 లక్షల రూపాయలను విడుదల చేసిందన్నారు. గ్రామానికి మంజూరైన నిధులతో పెండింగ్ లో వున్న పనులను చేసుకునే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద రోజువారి వేతన దారులకు ప్రభుత్వం 300 రూపాయలు ఇస్తుందని కొలతల ప్రకారం పని చేయగలిగితే మెటీరియల్ కాంపోనెంట్ కింద మన గ్రామానికి మరిన్ని నిధులు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద 87 రకాల వ్యక్తిగత, సామాజిక అవసరాల పనులు చేసుకోవచ్చున్నారు. గ్రామానికి సర్వీస్ రోడ్ కావాలని అడిగారని,నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి గ్రామానికి రోడ్డు వేయిస్తానని కలెక్టర్ అన్నారు. స్మశాన వాటికకు రోడ్డు, గంగవరానికి సీసీ రోడ్డు కనెక్టివిటీ, కేసీ కెనాల్ బ్రిడ్జి మరమ్మతులు, దోబీ ఘాట్, సిసి రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యత క్రమంలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ప్రధానంగా గ్రామంలోని ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్చించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అలాగే మురుగు కాలువలు, ఘన వ్యర్థాలు, అంతర్గత రహదారులు, గ్రామాల నుంచి మండల కేంద్రాల కు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన అభివృద్ధి, పశువుల పెంపకం తదితర అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.